epaper.manachourasta.com

# మన చౌరాస్తా

తెలుగు దినపత్రిక

సంపుటి : 01
సంచిక : 07

ఎడిటర్ : ఉప్పలంచి నరేందర్ | బుధవారం, 03 డిసెంబర్ 2025



# భద్రతే.. బాధ్యతగా..

## రోడ్డు భద్రతపై ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్ స్పెషల్ ఫోకస్

'మన జీవితం అమూల్యమైనది. ఒక్క నిమిషం తొందరపాటు మన జీవితాన్ని లేదా మరొకరి జీవితాన్ని శాశ్వతంగా తుడిచేస్తుంది.. ఫలితంగా ఓ కుటుంబం రోడ్డు పాలవుతుంది..' అలాంటి తప్పులు జరుగకుండా ఉండాలనేది ఆ యువ నేత సంకల్పం.. ఆ సంకల్పమే అతడిని అడుగులు వేయించింది. ప్రమాదాల నివారణ.. రోడ్డు భద్రతలపై ప్రతీ ఒక్కరిని చైతన్య పర్చేలా చేసింది. పాఠశాల స్థాయి నుంచి ఈ కార్యక్రమం మొదలు పెడితే బాగుంటుందని భావించి.. బడి నుంచి బాధ్యతలు నేర్పించడం షురూ చేశాడు ఆ యువ నేత.. ఆయన ఎవరో కాదు ఆర్టీఏ జిల్లా మెంబర్ చిలువేరు అభిగౌడ్..

- మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి

2లో..



## మావోయిస్టులు వనం వీడి.. జనంలోకి రావాలి

- వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్
- లొంగిపోయిన మావోయిస్ట్ రమేశ్
- వివరాలు వెల్లడించిన డీసీపీ

3

## పంచాయతీ నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా
- రెండో విడత నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

**జనగామ, మన చౌరాస్తా :** ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు.. మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి.. జనగామ మండలం వడ్లకొండ, నర్మెట్ట మండలం నర్మెట్ట, మచ్చాపుడు, తరిగొప్పుల మండలం పోతారాం గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న రెండవ విడత నామినేషన్ ప్రక్రియను అలాగే హెల్త్ డిస్క్ లో అధికారుల పనితీరును జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ పత్రాల పరిశీలనలో భాగంగా ఏయే ఏయే పత్రాలను పరిశీలిస్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు. పత్రాల పరిశీలన వేగవంతంగా జరగాలని, హెల్ప్ డెస్క్ లో తగు సిబ్బందిని పెట్టుకొని నామినేషన్ వేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఉండే సలహాలను నివృత్తి చేసి.. నామినేషన్ దాఖలు చేసేందుకు వారికి సహకరించాలన్నారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున,



అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు మరింత సమర్థవంతంగా నామినేషన్ ప్రక్రియను నిర్వహించేందుకు...మాస్టర్ ట్రైనర్ లను కూడా అందుబాటులో పెట్టుకోవాలన్నారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్తగా అన్ని సరిగ్గా చెక్ చూసుకోవాలన్నారు.



# భద్రతే.. బాధ్యతగా..!



- రోడ్డు భద్రతపై ఆర్టీఏ మెంబర్ అభిగౌడ్ స్పెషల్ ఫోకస్
- 'స్కూళ్లలో వ్యాసరచన పోటీలు.. పీపీటీ కార్యక్రమాలు
- జిల్లాలోని 18 పాఠశాలల్లో నిర్వహణ

*'మన జీవితం అమూల్యమైనది. ఒక్క నిమిషం తొందరపాటు మన జీవితాన్ని లేదా మరొకరి జీవితాన్ని శాశ్వతంగా తుడిచేస్తుంది..' అలాంటి తప్పులు జరుగకుండా ఉండాలనేది ఆ యువ నేత సంకల్పం.. ఆ సంకల్పమే అతడిని అడుగులు వేయించింది. ప్రమాదాల నివారణ.. రోడ్డు భద్రతలపై ప్రతీ ఒక్కరిని చైతన్య పర్చేలా చేసింది. ముఖ్యంగా ఇది పాఠశాల స్థాయి నుంచి ఈ కార్యక్రమం మొదలు పెడితే బాగుంటుందని భావించి.. బడి నుంచి బాధ్యతలు నేర్పించడం షురూ చేశాడు ఆ యువ నేత.. ఆయన ఎవరో కాదు ఆర్టీఏ జిల్లా మెంబర్ చిలువేరు అభిగౌడ్..*









( మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి )

తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్ పోర్ట్ అథారిటీ మెంబర్‌గా చిలువేరు అభి గౌడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ శాఖలో తనదైన శైలిలో ముందుకు సాగుతున్నారు. జిల్లాలో రోడ్డు భద్రత, ప్రమాద నివారణ కార్యక్రమంలో భాగంగా ఆయన ప్రత్యేక పంథాలో సాగుతున్నారు. ఈ క్రమంలో ఇటీవల జనగామ జిల్లా కేంద్రంలోని దాదాపు 18 స్కూళ్లలో వ్యాస రచన, పాఠశాలల పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ కార్యక్రమాలు నిర్వహించారు.

## వారం రోజుల పాటు రెండు లెవల్స్ లో..

పాఠశాల స్థాయి నుంచే రోడ్డు భద్రత, ప్రమాద నివారణ అవగాహన పెంచాలనే లక్ష్యంతో అభిగౌడ్ ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు జిల్లాలోని 18 స్కూళ్లలో తొలుత 'రోడ్డు భద్రత, ప్రమాద నివారణ..' అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో దాదాపు ఒక్కో స్కూల్ నుంచి 300 నుంచి 400 మంది విద్యార్థులు పాల్గొనగా.. అందులో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 30 మందిని ఎంపిక చేశారు. వారిలో ముగ్గురిని బెస్ట్ స్టూడెంట్లుగా ఎంపిక చేసి బహుమతులు ఇవ్వడంతో పాటు మిగతా వారికి పార్టిసిపేషన్ సర్టిఫికెట్లను అందజేశారు. ఆ తర్వాత ఒక్కో స్కూల్ నుంచి ఎంపిక చేసిన ముగ్గురిని ఒక్కో గ్రూప్ చేసి మొత్తం 14 స్కూళ్లకు పీపీటీ (పవర్ పాయింట్ ప్రజెంటేషన్) పోటీ నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థులు రోడ్డు భద్రత, ప్రమాదాల



నివారణపై వీడియో రూపంలో ప్రదర్శనలు ఇచ్చారు. ఈ 14 స్కూళ్ల నుంచి బెస్ట్ నాలుగు టీంలను ఎంపిక చేసి బహుమతులు అందజేశారు. వీరి ఎంపికకు ఆర్టీవో జి.వి శ్రీనివాస్ గౌడ్, సీఐ సత్యనారాయణ రెడ్డి, ఎస్సై చెన్నకేశవులు, డాక్టర్ రాజమౌళి న్యాయ నిర్ణతలుగా వ్యవహరించారు.

## 'అభి' ఆది నుంచి ప్రత్యేకమే..

చిలువేరు అభిగౌడ్ 2010లో కాంగ్రెస్ పార్టీ అనుబంధమైన ఎన్ఎస్‌యూఐలో చేరారు. అదే ఏడాది కాలేజీ ప్రెసిడెంట్ గా ఎంపికయ్యారు. అప్పటి తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. తర్వాత ఉమ్మడి వరంగల్ జిల్లా కోఆర్డీనేటర్ గా



పనిచేశారు. ఇక తెలంగాణ ఏర్పాటు తర్వాత జిల్లా విభజన అనంతరం జనగామ జిల్లా తొలి ఎన్ఎస్‌యూఐ ప్రెసిడెంట్ గా ఎన్నికయ్యారు. అలా దాదాపు దశాబ్దన్నర కాలం పాటు విద్యార్థి నేతగా విద్యారంగ సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాడిన తర్వాత అభి సేవలను గుర్తించిన పార్టీ పెద్దలు ఆయనకు ఆర్టీఏ మెంబర్ గా అవకాశం ఇచ్చారు. ఆయన నియామకం వరకు అసలు ఈ పోస్టు ఒకటి ఉంటుందా అన్న విషయం ఇక్కడి వారికి తెలియక పోవడం గమనార్హమే..! ఇక ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ అభి గౌడ్ ముందుకు సాగుతున్నారు.





## ప్రమాదాల నివారణే లక్ష్యం..

రోడ్డు భద్రత.. ప్రమాదాల నివారణే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుంది. ముఖ్యంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దీనిపై ప్రత్యేక దృష్టి సారించారు. ఆయన సూచనల మేరకు నడుచుకుంటున్నాం. పాఠశాల స్థాయిలో పిల్లలకు అవగాహన పెంచితే వారి ద్వారా తల్లిదండ్రులకు ఆ మెస్సేజ్ చేరుతుందని ఈ పోటీలు చేపట్టాం. పీపీటీ కోసం విద్యార్థులు చేసిన కరసత్తు ద్వారా కూడా వారికి రోడ్డు భద్రత.. ప్రమాదాలపై అవగాహన కలుగుతుందని ప్రత్యేకంగా ఈ పోటీ ఏర్పాటు చేశారు. విద్యార్థి దశ నుంచే బాధ్యత, భద్రతలు తెలిపితే రాబోయే కాలంలో మెరుగైన సమాజం ఏర్పడుతుంది.

**- చిలువేరు అభి గౌడ్, ఆర్టీఏ మెంబర్**

# మావోయిస్టులు వనం వీడి..
# జన జీవనంలోకి రావాలి

- వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్
- లొంగిపోయిన మావోయిస్ట్ రమేశ్
- వివరాలు వెల్లడించిన డీసీపీ

**జనగామ, మన చౌరాస్తా :** మావోయిస్ట్ పార్టీలో పనిచేస్తున్న వారు జనజీవనంలో వచ్చిన కుటుంబ సభ్యులతో సాధారణ జీవితం గడపాలని వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ పిలుపునిచ్చారు. పార్టీలో నెలకొన్న పరిస్థితులు, రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపు మేరకు లొంగిపోయిన కామారెడ్డి జిల్లాకు చెందిన లోకోటి రమేష్ కు అన్ని విధాలుగా సహకరిస్తామని ఆయన తెలిపారు. మంగళవారం జిల్లా కేంద్రంలోనీ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఐ మావోయిస్టు పార్టీని వీడి జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టు అజ్ఞాత నాయకుడు దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ , సౌత్ బస్తర్ డీవీసీ పరిధిలోని చైతన్య నాట్య మంచ్ లో డివిజనల్ కమిటీ సెక్రెటరీ స్థాయి నాయకుడు లోకేటి రమేష్ ఎలియాస్ అశోక్ ఎలియాస్ నరేందర్ ఎలియాస్ రాజేశ్వర్ ఎలియాస్ రమేశ్ రావు ఇక ప్రజా జీవితం గడుపుతారన్నారు. రెండు దశాబ్దాల పాటు మావోయిస్ట్ పార్టీలో పనిచేసిన రమేశ్ తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రజలకు చేస్తున్నటువంటి వివిధ రకాల సహాయ సహకారాలు, జన జీవన స్రవంతిలో కలిసిన మావోయిస్టుల పట్ల చూపిస్తున్న ఆదరణను గురించి తెలుసుకుని, తాను కూడా కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత జీవితం గడపాలని నిర్ణయించుకొని జన జీవన స్రవంతిలోకి వచ్చాడని తెలిపారు. రమేష్ 2016 లో గొట్టా బొజ్జి అలియాస్ కమల, పామేడ్ ఎల్ ఓ సి కమాండర్ ను వివాహం చేసుకున్నాడని, ఆయన భార్య కమల 2023 లో అరెస్టు అయి ప్రస్తుతం రిమాండులో ఉన్నదని వివరించారు.



2005 సంవత్సరంలో తన సోదరి లోకేటి లావణ్యతో సిపిఐ (మావోయిస్టు) పార్టీలో చేరాడని తెలిపారు. లొంగిపోయిన రమేష్ పై రూ.8 లక్షల రూపాయల రివార్డ్ ఉందని, ప్రస్తుతం 25 వేల నగదు ఇస్తున్నామని.. మిగిలిన డబ్బులు డీడీ ద్వారా ఇస్తామని డీసీపీ వివరించారు. సమావేశంలో జనగామ ఏసీపీ నితిన్ పందరి చేతన్, స్టేషన్ ఘనపూర్ ఏసీపీ భీమ్ శర్మ, జనగామ సీఐ సత్యనారాయణ రెడ్డి, రఘునాథపల్లి సీఐ శ్రీనివాస్ రెడ్డి, ఎస్సై నరేష్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# కాంగ్రెస్‌తోనే ప్రజా సంక్షేమం

- మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్

**జనగామ, మన చౌరాస్తా :** ప్రజా సంక్షేమం కోరే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని జనగామ మార్కెట్ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. మంగళవారం జనగామ మండలం శామీర్ పేటలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి తాండ్ర శ్యామల ప్రవీణ్ నామినేషన్ వేసే సందర్భంలో గ్రామంలో ఉన్న బి.ఆర్. అంబేడ్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధిలో ముందుకు పోవాలంటే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థిలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి, జనగామ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెంచారపు బుచ్చిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగల మల్లారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొట్ల శ్రీనివాస్, సీనియర్ నాయకులు డా.కరుణాకర్ రాజు, చెంచారపు కరుణాకర్ రెడ్డి, బాల్నే సుధాకర్, బత్తుల లక్ష్మీనారాయణ, కంసాని భాస్కర్ రెడ్డి, చాట్ల రవీందర్, గద్ద లక్మణ్, సాదం మధుసూదన్, శివరాత్రి కుమార్, సాదం జంపన్న, బనుక సిద్ధిరాజ్ యాదవ్, సాదం చిన్న, తాండ్ర ప్రశాంత్, యదులు, యాదగిరి, సోనబోయిన సంపత్, పత్తి నరేందర్, తొట్టె నర్సింగ్, బనుక వీరస్వామి, గద్ద నవీన్, మెడుదూల రాజు, పాషా, అరవింద్ పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా వేలాడుతున్న
# విద్యుత్ తీగలు



**ధూల్మిట్ట, మన చౌరాస్తా :** దుల్మెట్ట మండలం దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలోనీ రెడ్యా నాయక్ తండా లో గత రెండు సంవత్సరాల నుంచి కరెంట్ వైర్లు కిందికి వేలాడుతున్నాయి. గాలివానలకు, ఈదురుగాలులకు విద్యుత్ తీగలు కిందికి వేలాడుతూ, ప్రజలు పొలాల్లో పనిచేస్తున్నప్పుడు, లేదా సాధారణంగా తిరుగుతున్నప్పుడు తగిలి ప్రమాదాలు జరుగుతున్నాయి . చేతులెత్తితే తగిలే ఈ విద్యుత్ తీగలతో వారికి ప్రాణాపాయం పొంచి ఉంది. కిందికి వేలాడుతున్న వైర్లను సరిచేయాలని కోరినా అధికారులు స్పందించటం లేదని రైతులంటున్నారు.

## అధికారుల నిర్లక్ష్యం..

సమస్యలను పరిష్కరించాల్సిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది తమ నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని, రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు స్థానికులు జాటోత్ సుమన్, తిరుపతి, రామోజీ, ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే మరమ్మతులు చేపట్టాలని రైతులు డిమాండ్ చేశారు.




# పవన్ కళ్యాణ్ తెలంగాణ ప్రలకు
# క్షమాపణలు చెప్పాలి : పొన్నం

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల ప్రజల మనోభావాలను దెబ్బ తీసేలా ఉన్నాయని, వెంటనే వాటిని ఉపసంహరించుకుని తెలంగాణ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రంగా స్పందించారు. కొన్ని రోజులుగా కోనసీమ ప్రాంతంలో కొబ్బరి చెట్లు ఎండిపోవడం, తుఫాన్ ప్రభావం వంటి అంశాలపై స్పందించిన పవన్ కళ్యాణ్, దీనికి "తెలంగాణ దిష్టి" కారణమని వ్యాఖ్యానించిన నేపథ్యంలో రాజకీయ వాతావరణం ఉద్రిక్తంగా మారింది. ఈ వ్యాఖ్యలు బాధ్యతతో వ్యవహరించాల్సిన పదవిలో ఉన్న వ్యక్తికి తగవని పొన్నం విమర్శించారు. రెండు రాష్ట్రాలు అన్నదమ్ములు – విభేదాలు కాదు, బంధం కావాలన్నారు. ఈ సందర్భంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రెండు రాష్ట్రాలు అన్నదమ్ముల్లా కలిసి ఎదగాలి. రాజకీయ ప్రయోజనాల కోసం ప్రాంతీయ ద్వేషం రేకెత్తించే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యం అని ఆయన పేర్కొన్నారు




# దాతల సహకారం అభినందనీయం

**పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్**

**హన్మంతాపూర్ స్కూల్‌కు మౌళిక వస్తువుల అందజేత**

**నర్మెట, మన చౌరాస్తా :** పాఠశాలలో మౌలిక వసతి సదుపాయాలు కల్పనకు దాతలు అందించే సహకారం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేష్ అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల అవసరాల కోసం 12 వేల రూపాయల విలువైన మైక్ సెట్, కుర్చీలు, టేబుల్, స్టేషనరీ, క్యాష్ అవార్డులను లయన్ పబ్బా చంద్రశేఖర్ లయన్స్ క్లబ్ జనగామ జిల్లా చైర్మన్ అందజేసిన వాటిని స్వీకరించిన ప్రధాన ఉపాధ్యాయుడు మాట్లాడుతూ సంపాదించడం ముఖ్యం కాదు, అందులో ఎంతో కొంత సహాయం చేయడం అనేది ముఖ్యమని అన్నారు. తమ పరిధిలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు విద్యాపరమైనవి అందించుటకు తమ వంతుగా 15 సంవత్సరాలుగా తాను పనిచేస్తున్న పాఠశాలకు వితరణ చేయడం తన అదృష్టమని తెలిపారు. పదిమందికి సహకరించే తపన మనిషిలో ఉంటే జన్మ సార్ధకము చేకూరుతుందని తృప్తినిస్తుందని తెలిపారు. దాతలు విద్యార్థులకు చేయుతనందిస్తే అది విద్యా వికాసానికి తోడ్పడుతుందని, క్రియేటివిటీ పెంచుతుందని, ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి దాతలు అందించే సహకారం మరువలేనని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పూర్వ గవర్నర్ కన్నా పరశురాములు, అధ్యక్షుడు కారంపూడి సత్యనారాయణ, కార్యదర్శి సురేష్, కోశాధికారి సూదగాని ప్రవీణ్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ దూసరి కీర్తన, ఉపాధ్యాయులు పి.విద్యావతి, తుమ్మ ఆరోగ్యమ్మ , అంగన్వాడి టీచర్స్ మమత ,సంధ్య ఆయాలు అనిత, స్వప్న, ఐలమ్మ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కేసీఆర్‌తోనే అన్నివర్గాలకు న్యాయం

## జనగామ ఎమ్మెల్యే పల్లా

**జనగామ, మన చౌరాస్తా :** కేసీఆర్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగిందని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జనగామ నియోజకవర్గం సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో చేర్యాల పట్టణం, కొమురవెల్లి, మద్దూర్ దుల్మిట్ట మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడారు. "గత పదేళ్ల పాటు కేసీఆర్ వెంట ఉండే అదృష్టం నాకు లభించింది. ఉదయం నుంచి రాత్రివరకు ఆయన ఒక్క క్షణం కూడా తన కోసం ఆలోచించరు. రాష్ట్ర ప్రజల కోసం, రైతుల కోసం మాత్రమే ఆలోచించే నాయకుడు కేసీఆర్. నిజాయితీ, నిబద్ధత గల స్ఫూర్తిదాయక నాయకుడు ఆయన" అని అన్నారు. తెలంగాణ ప్రజల సంక్షేమం, అభివృద్ధి కోసం కేసీఆర్ హయాంలో ఎన్నో పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలు ఇచ్చి, హామీలను అమలు చేయకుండా ప్రజలకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. ఇప్పుడు ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని అన్నారు. అనంతరం వివిధ మండలాలు, గ్రామాల నుంచి కాంగ్రెస్, భాజపా పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



# స్నేహితుడికి రూ.25 వేల ఆర్థిక సాయం

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** మానవత్వం ఇంకా మనుషుల్లో ఉందని మరోసారి నిరూపించారు. ముల్కనూరుకు చెందిన పాత విద్యార్థులు. గ్రామానికి చెందిన మాదుగుల బిక్షపతి కిడ్నీ వ్యాధితో బాధపడుతూ చికిత్స కోసం ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసిన వెంటనే, ముల్కనూర్ హైస్కూల్లో 198687 విద్యాసంవత్సరంలో అతనితో కలిసి చదువుకున్న సహపాఠులు ముందుకు వచ్చారు. అతని వైద్య ఖర్చులకు తోడ్పాటుగా రూ. 25 వేల ఆర్థిక సాయం అందజేసి, భిక్షపతి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పాత స్నేహితుణ్ణి ఆదుకోవడంలో చూపిన మానవత్వం అందరిలో ఆదర్శంగా నిలిచింది.ఈ సందర్భంగా సహాయం అందజేసిన గిరబోయిన కొమురయ్య, మాదుగుల శ్రీనివాస్, చిదురాల శ్రీనివాస్, గంజి రాజమౌళి, సంపత్, ప్రభాకర్, రవీందర్ తదితరులు మాట్లాడుతూ ఎప్పుడైనా కష్టాల్లో స్నేహితుడి పక్కన నిలబడడమే నిజమైన బంధం అని పేర్కొన్నారు.

# డిప్యూటీ డీఎంహెచ్వోగా డాక్టర్ ప్రదీప్ రెడ్డి

**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ ప్రదీప్ రెడ్డి అనతి కాలంలోనే ప్రజాదారణ పొంది జాతీయస్థాయిలో ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిలబెట్టారు. ఆ సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రదీప్ రెడ్డికి డిప్యూటీ డిఎంహెచ్వో గా పదోన్నతి కల్పించింది. ఈ సందర్భంగా విశేష సేవలు అందించినందుకు గాను భీమదేవరపల్లి పాత్రికేయులు డాక్టర్ ప్రదీప్ రెడ్డిని ఘనంగా సన్మానించారు.



ఈ కార్యక్రమంలో ఐఎఫ్డబ్ల్యూజే జాతీయ కౌన్సిల్ సభ్యులు సుంచు ఐలయ్య, సీనియర్ పాత్రికేయులు మాదుగుల రాజ్ కుమార్, జక్కుల మల్లికార్జున్ నాగరాజు, ఉడత శ్రీనాథ్, చంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

## ఎమ్మెల్సీ సురభి వాణిదేవి



**భీమదేవరపల్లి, మన చౌరాస్తా :** విద్యార్థులు భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని ఎమ్మెల్సీ సురభి వాణిదేవి అన్నారు. వంగర గ్రామంలో స్థాపించిన డా. రంగారావు స్మారక బాలికల గురుకుల పాఠశాలను ఆమె మంగళవారం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా పదో తరగతి, ఇంటర్ విద్యార్థులతో ముఖాముఖీ మాట్లాడారు. ఈ గురుకుల పాఠశాల స్థాపన వెనుక ఉన్న ఆశయం మహోన్నతమైనదని ఆమె పేర్కొన్నారు. భారత రత్న, మాజీ ప్రధాని పి.వి. నరసింహారావు వారసత్వాన్ని ఈ పాఠశాల స్ఫూర్తిగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు. తల్లిదండ్రులకు దూరంగా ఉన్నా, ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉన్న అవకాశం గొప్పదని పేర్కొంటూ, "మీరు చదివి వంగర పేరు నిలబెట్టాలి" అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. దేశంలో మహిళలు వివిధ రంగాల్లో రాణించడం వెనుక ఆత్మవిశ్వాసం ప్రధాన పాత్ర వహిస్తోందని ఆమె అన్నారు. చిన్న విషయాలకు ఒత్తిడికి గురికాకుండా, ఏ సమస్య వచ్చినా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్నేహితులతో చర్చించి ముందుకు సాగాలని సూచించారు. పి.వి. నరసింహారావు, డా. పి.వి. రంగారావు జీవితాలు స్ఫూర్తిదాయకమని, వారిని ఆదర్శంగా తీసుకుని కృషి చేయాలన్నారు. ఇంటర్మీడియట్లో అత్యుత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులను తమ సురభి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్లో ఫైన్ ఆర్ట్స్, ఆర్కిటెక్చర్, ఫార్మసీ కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పి.వి. గ్లోబల్ ఫౌండేషన్ అధ్యక్షుడు పి.వి. ప్రభాకర్ రావు, పి.వి.మదన్ మోహన్, పి.వి.శరత్బాబు, ప్రిన్సిపాల్ అఫ్రాజ్ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

wanted
విలేకరులు కావలెను
మన చౌరాస్తా తెలుగు దినపత్రిక స్థాపించిన అనతి కాలంలోనే పాఠకుల విశేష ఆదరణ పొందుతూ డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. స్థానిక సమస్యలపై, రాజకీయ, ఎడ్యుకేషన్, ఆరోగ్యం, సినిమా వార్తలు అందిస్తూ అందరి మన్ననలు పొందుతూ ముందుకు సాగుతోంది. మా పత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్లు కావలెను.. పూర్తి వివరాలకు ఈ కింది నంబర్లలో సంప్రదించగలరు.
manachourasta@gmail.com
8555800812 9676400812
సామాన్యుడి గొంతుగా.. సామాజిక సమర వేదికగా..
మన చౌరాస్తా
The Complete News way

## హుస్నాబాద్ మున్సిపాలిటీ
# ఆదర్శంగా తీర్చిదిద్దాలి

- అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి
- మున్సిపల్ అధికారుల సమీక్షలో మంత్రి పొన్నం




**హుస్నాబాద్, మన చౌరాస్తా :** హుస్నాబాద్ రాష్ట్రంలోని ఆదర్శ మున్సిపాలిటీ గా నిలపడానికి అందరూ కష్టపడి పని చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. పట్టణంలో పెండింగ్ పనులు, పూర్తయిన పనులు ఇతర అంశాలపై హుస్నాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులతో మంత్రి పొన్నం ప్రభాకర్ సమీక్షా సమావేశం నిర్వహించారు.పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్లు , డ్రైనేజీ నిర్మాణాలు,కమ్యూనిటీ హాల్ లు , ఎల్లమ్మ చెరువు సుందరీకరణ , డివైడర్ ల మధ్య సెంట్రల్ లైటింగ్ ,మొక్కల పెంపకం ,జంక్షన్ ల సుందరీకరణ పనుల పురోగతి పై ఆరా తీశారు. పెండింగ్ పనుల ఆలస్యం పై మంత్రి పొన్నం ప్రభాకర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కాంట్రాక్టర్లు పనులు ఆలస్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ రోడ్ల పెండింగ్ పనులు డిసెంబర్ 31 లో పూర్తి చేయాలని గడువు విధించారు. ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు మార్చ్ 31 లోపు పూర్తి చేయాలని ఆదేశించారు. సిద్దేశ్వర ఆలయం వద్ద సీసీ రోడ్డు పనులకు టెక్నికల్ ఇష్యూ లేకుండా సమస్య పరిష్కారం చేయాలన్నారు. పద్మశాలి , గౌడ , బంజారా , మైనార్టీ , వైశ్య, విశ్వ బ్రాహ్మణ, రెడ్డి , మున్నూరు కాపు ,రజక, యాదవ కమ్యూనిటీ హాల్ లో పెండింగ్ లో ఉన్నాయని ఎస్సీ కమ్యూనిటీ హాల్ పనులు ప్రారంభం కావాల్సి ఉందని వాటి పనులు త్వరతిగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం పట్టణంలో పూర్తయిన పనులు,ఇంకా పెండింగ్ లో ఉన్న పనులు,ప్రతిపాదనలు చేయాల్సిన వాటిపై త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేశారు.ఇందులో మున్సిపల్ అధికారితో పాటు ,రెవెన్యూ శాఖ నుండి ఒకరు ,ఆర్ అండ్ బి నుండి ఒకరు ఉంటారు. ఈ కమిటీ డిసెంబర్ 15 లోపు ఇచ్చే నివేదిక ద్వారా భవిష్యత్ లో చేయాల్సిన పనులు ఇంకా పెండింగ్ పనులు వేగవంతం చేయవచ్చని అధికారులకు మంత్రి దిశా నిర్దేశం చేశారు. మల్లె చెట్టు నుండి ఎల్లమ్మ చెరువు రోడ్డు పనులు ప్రారంభం కావాల్సి ఉందని తెలిపారు. హైవే మీద డివైడర్ల మీద సెంట్రల్ లైటింగ్ పూర్తి చేయాలని ఆదేశించారు. డివైడర్ల పై చెట్లు, జంక్షన్ ల వద్ద విగ్రహాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. నెహ్రూ విగ్రహం వద్ద ఎత్తు పెంచి ఎత్తైన కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేసి సుందరీకరణ చేయాలని ఆదేశించారు. చిల్డ్రన్స్ పార్క్ ఏర్పాటు చేసి అందులో ఇన్నోవేటివ్ గేమ్స్ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. హుస్నాబాద్ లో ఎక్కడ ఖాళీ ప్రదేశం ఉన్న పూల మొక్కలు నాటాలని సూచించారు. గతంలో భారీ వర్షాలు టౌన్ ముంపుకు గురయ్యేదని ఈసారి అంత భారీ వర్షం కురిసిన పట్టణంలో వచ్చిన నీరు వచ్చినట్టు వెళ్లేలా తీసుకున్న చర్యల ద్వారా ముంపుకు గురికాలేదని సిబ్బందిని అభినందించారు. స్టేడియం లో ఓ పెన్ జిమ్ ఏర్పాటు చేయాలని సూచించారు .పల్లె చెరువు బ్యూటిఫికేషన్ పూర్తి చేసి వాకింగ్ ట్రాక్ ,అలంకరణ మొక్కలు నాటాలని తెలిపారు. త్వరలోనే హుస్నాబాద్ మున్సిపాల్టీ కి రింగ్ రోడ్డు మంజూరు అవుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో ఆర్డీవో రామ్మూర్తి , మున్సిపల్ కమిషనర్ మల్లిఖార్జున్ ,ఇతర అధికారులు పాల్గొన్నారు.



# హుస్నాబాద్‌కు నేడు సీఎం రాక

- అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- భారీ ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

**హుస్నాబాద్, మన చౌరాస్తా :** ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రేపు హుస్నాబాద్ పర్యటన చేయనున్నారు. ఈ పర్యటన సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గంలో కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు జరగనున్నాయి. ఇప్పటికే పట్టణంలో ఏర్పాట్లు పూర్తికాగా, పట్టణం మొత్తం పండగ వాతావరణం సంతరించుకుంది. ముఖ్యమంత్రి హుస్నాబాద్ చేరుకున్న వెంటనే శాతవాహన యూనివర్సిటీకి అనుబంధంగా ఏర్పాటు చేయనున్న ఇంజినీరింగ్ కాలేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారు. ఈ కాలేజీ ఏర్పాటుతో హుస్నాబాద్ మాత్రమే కాకుండా పరిసర ప్రాంతాల విద్యార్థులకు ఇంజినీరింగ్ చదువుల కోసం నగరాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గనుంది. తదుపరి కార్యక్రమంగా ATC (అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్) నిర్మాణానికి ప్రారంభం కానుంది. ఈ కేంద్రం ద్వారా స్థానిక యువతకు ఆధునిక సాంకేతిక రంగాల్లో నైపుణ్యాల అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పేర్కొన్నారు. అలాగే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్కు శంకుస్థాపన చేయనున్నారు. ఈ విద్యాసంస్థ ప్రభుత్వం చేపడుతున్న కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్యా విధానాన్ని మరింత బలపరచనుంది. గిరిజన గ్రామాలకు రోడ్ల కనెక్టివిటీ మెరుగుపర్చేందుకు ప్రత్యేక రహదారి ప్రాజెక్టులు ప్రారంభమవుతాయి. హుస్నాబాద్ మున్సిపాలిటీ పరిధిలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అదేవిధంగా అధునాతన డ్రైవింగ్ ట్రాక్తో కూడిన ఆర్టీఏ కార్యాలయం, ఇందిరా మహిళా శక్తి బజార్ నిర్మాణానికి కూడా తొలి బల్ల వేయనున్నారు. ఉమ్మాపూర్లో అర్బన్ ఫారెస్ట్ పార్క్ స్థాపనపై కూడా కార్యక్రమం ఉంది. పచ్చదనాన్ని పెంపొందించడం, పట్టణ ప్రజలకు వినోద వసతులు కల్పించడం లక్ష్యంగా ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటుంది. రహదారి మౌలిక సదుపాయాల కింద హుస్నాబాద్ నుండి అక్కన్నపేట వరకు నాలుగు లేన్ రహదారి విస్తరణ, అలాగే రాజీవ్ రహదారి నుండి కొత్తపల్లి హుస్నాబాద్ వరకు 4 లేన్ రోడ్డు నిర్మాణ పనులకు కూడా ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నారు. అభివృద్ధి కార్యక్రమాల అనంతరం హుస్నాబాద్ అక్కన్నపేట రోడ్డులో ఏర్పాటు చేసిన భారీ వేదిక వద్ద ముఖ్యమంత్రి బహిరంగ సభలో పాల్గొంటారు. సీఎం సభ ఏర్పాట్లను మంత్రి పొన్నం పరిశీలించారు.

## ముగ్గురికి జైలు శిక్ష

**హనుమకొండ, మన చౌరాస్తా :** ముగ్గురు దోషులకు జైలు శిక్ష విధిస్తూ ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి సాయిశరత్ మంగళవారం తీర్పునిచ్చారు. భూవివాదంలో హన్మకొండ జిల్లా ఆత్మకూర్ మండలం కామారం గ్రామానికి చెందిన రాదారపు భాస్కర్ పై గతంలో ఎలగొండ ప్రభాకర్ కర్రతో దాడి చేయగా, ఎలగొండ రవి భాస్కర్‌ను బండరాయితో తీవ్రంగా గాయపరిచారు. ఈ దాడికి ఎలగొండ సాంబయ్య సహకరించిన కేసులో అప్పటి ఎస్సై సతీష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టగా ఎస్సై రాజ్యలక్ష్మి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. సాక్షులను కోర్టు కానిస్టేబుల్ అనిల్‌కుమార్ కోర్టులో హాజరుపరచారు. దీనిపై విచారణ చేపట్టిన కోర్టు నిందితులు ప్రభాకర్‌కు సంవత్సర కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 2 వేల జరిమానా, రవికి రెండేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 వేల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పున ఇచ్చినట్టు సీఐ సంతోష్ వెల్లడించారు. ప్రాసిక్యూషన్ తరుపున కర్రు రుధిర వాదించారు.

## బీజేపీలో చేరిన కాంగ్రెస్ నేతలు



**అక్కన్నపేట, మన చౌరాస్తా :** అక్కన్నపేట మండల కేంద్రంలో ఈరోజు బీజేపీలో చేరికలు జోరుగా జరిగాయి. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలువురు కాంగ్రెస్ నాయకులు బీజేపీలో చేరారు. మండలానికి చెందిన దాసరి కృష్ణ, జంగంపల్లి రాంబాబు, బండి నవీన్, జంగంపల్లి శివ, మల్లంపల్లి గ్రామానికి చెందిన గిరిమల రాజు తదితరులు కాంగ్రెస్ పార్టీని విడిచి బీజేపీలో చేరినట్లు ప్రకటించారు. బీజేపీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యంగా కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలు తమను ఆకర్షించాయని కొత్తగా చేరిన నేతలు తెలిపారు. దేశ భవిష్యత్తు కోసం బీజేపీ తీసుకుంటున్న నిర్ణయాలు అభినందనీయమని వారు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాయకులు, గ్రామీణాభివృద్ధి పట్ల బీజేపీ చూపుతున్న కట్టుబాటు కారణంగా పార్టీ బలోపేతం అవుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు చెరుకు సంపత్, మడక రవికుమార్, బీజేపీ నాయకులు మాజీ సర్పంచ్ కర్నాకంటి శ్రీశైలం, నూనావత్ మోహన్ నాయక్, గూగులోతు తిరుపతి నాయక్, తీగల చంద్రం, సలేంద్ర తిరుపతి, బత్తిని జీవను, కోమటి శ్రీనివాస్, వేముల శ్రీనివాస్, ఇటుకల రాజశేఖర్, జన్నారపు విష్ణు, జంగపల్లి యాదగిరి, మిట్టపల్లి కుమార్, జిల్లా కనుకయ్య, దూలం మల్లేశం, మిట్టపల్లి సత్యనారాయణ, తంగళ్ళపల్లి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



## కవులు, కళాకారులకు నిలయం ఓరుగల్లు

**మహబూబాబాద్, మన చౌరాస్తా :** కవులకు,కళాకారులకు ఉమ్మడి వరంగల్ జిల్లా నిలమని డీపీఆర్ఓ రాజేంద్రప్రసాద్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో రచయితల వేదిక ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా పౌరసంబంధాల కార్యాలయంలో ప్రపంచ మూడవ తెలుగు మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. 2026 జనవరి 3 నుండి 5వ తేదీ వరకు గుంటూరు జిల్లా అమరావతి కేంద్రంలో మూడవ ప్రపంచ తెలుగు మహాసభలు జరగనున్నట్లు ఈ సభలకు మహబూబాబాద్ జిల్లా నుండి సుమారు 150 మంది కవులు కళాకారులు వెళ్లడం గొప్ప విషయం అని అన్నారు. క్షేత్రస్థాయిలో అంతరించిపోతున్న కలలకు జీవం పోయడం కళాకారులను కవులను ఆదరించడం చాలా గొప్ప విషయమని మన తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచ నలుమూలల చాటి చెప్పే ప్రతి ఒక్క కళాకారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రచయితల సంఘం అధ్యక్షుడు గుర్రపు సత్యనారాయణ, రచయితలు, కళాకారులు బాణాల వీరయ్య, నాల్లం శ్రీనివాస్, దైద ఉషారాణి, ఆరింపుల అనురాధ, మిట్టగడుపుల భరత్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published by **UPPALANCHI POORNIMA** on behalf of UPPALANCHI POORNIMA, Printed at Hamara Warangal Printers and Graphics H.no.25-8-182, Balaji Nagar, Kazipet, Warangal, 506003., Published at H.No.4-8-65, Dharmakancha, Jangaon, Jangaon District. Telangana, 506167, Editor : **UPPALANCHI NARENDER**. Ph : **8555800812**, RNI : **TGTEL/25/A4350**